## సృష్టి సమన్వయం - క్రమశిక్షణ

**శ్రీ మండలి బుద్ధప్రసాద్ , మాజీ మంత్రివర్యులు**

సృష్టి విధానాన్ని, మానవ జీవన విధానాన్ని విశదపరుస్తూ మా నవ మనుగడకు ఉపయోగ పడేవిధంగా 'సృష్టి సమన్వయం - క్రమ శిక్షణ" అనే గ్రంథాన్ని కేకలతూరి క్రిష్ణయ్య గారు రచించారు. ఇందులో ముఖ్య విషయాలు కొన్ని ఉదాహరణకు :

ప్రాచీన భారతదేశం గురించి, ప్రపంచానికే మార్గ దర్శకమైన విజ్ఞానం గురించి చక్కగా వ్రావారు.

అమెరికాలో 1945లో రాబర్ట్ ఓఫెన్ హీమర్ అనే విజ్ఞాన శాస్త్ర వేత్త మొదటి సారిగా అణుబాంబును తయారు చేశాడు. అతను మెక్సికో ఎడారిలో దానిని పరీక్షించాడు. అతడు దాన్ని గురించి విశ్వవిద్యాలయంలో ఉపన్యసిస్తుంటే అణుబాంబు పేలితే ఎలా ఉంటుంది అని ప్రశ్నించారు. అందుకాతడు " భగవద్గీతలో విశ్వరూపాన్ని వర్ణిస్తూ వెయ్యి మంది సూర్యులు ఒకే మారు ప్రకాశిస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది" అని జవాబిచ్చారు.

మరోక చోట ఆయనను " ఇలాంటి ఆయుధాన్ని భూమి మీద ఏ దేశంలో నైనా, ఎప్ప డైనా ప్రయోగించినట్లు దాఖలాలున్నాయా ? అని ప్రశ్నిం చారు. అందుకు ఆ శాస్త్రవేత్త ఇలాంటి ఆయుధాన్ని ప్రయోగించిన సందర్భం ఉన్నది. "అది అర్జునుడు ప్రయోగించిన పాశుపతాస్త్రం" అన్నాడు. ఇటువంటి విషయాలు ఎన్నో ఇందులో పొందు పరిచారు.

అదియును గాక భారత యుద్ధం ఎప్పుడు జరిగింది. మరియు ఆ కాలం నాటి ఇతర విషయాలు కూడా జరిగిన తేదీలు పొందు పరి చారు. ఈ గ్రంథం యువతకు, సమాజానికి , విజ్ఞానానికి, మన దేశ సంస్కృతి, గొప్పతనం తెలుసుకోవడానికి, మంచి జీవిత మార్గం ఎన్నుకోవడానకి ఎంతగానో ఉపయోగపడు తుంది. ఇటువంటి గ్రంథం సమాజానికి అందిం చిన క్రిష్ణయ్య గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**మోటూరి రాంబాబు, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్) - హైదరాబాద్.** **అభిప్రాయం**

ఈ పుస్తక ముఖచిత్రం చూసి ఏదో వేదకాలం నాటి పురాతన ఖగోళశాస్త్ర విజ్ఞానానికి సంబంధించినదని భావించటం పొరపాటు. సృష్టి యెడల అవగా హన, దైనందిన జీవితంలో మనం ఆచరించవలసిన ఉత్కృష్టమైన జీవన విధానం, పాటించవలసిన క్రమశిక్షణ, చేయవలసిన సత్కర్మల గురించి గ్రంథకర్త క్లుప్తంగా వివరించారు.

కోటానుకోట్ల సంవత్సరాలుగా సౌర కుటుంబంలోని గ్రహచలనం నిర్దిష్ట కక్ష్యలో జరుగుచున్నట్లే, ఆహార విహారాలలో క్రమశిక్ష, మానవతా విలువలు, సత్సంకల్పం, నిర్మల మనస్సు కలిగిన మానవుని జీవితం కూడ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా, సుఖశాంతులతో లక్ష్యం వైపు సాగుతుందనే సముచిత ఉపమానంతో యీ గ్రంథ రచన జరిగింది.

ప్రాచీన కాలం నుండి మనకు ప్రాప్తించిన విజ్ఞాన సంపద, సామాజిక విలువలు మొదలు పునర్జన్మ వరకు అనేక విషయాలను, యదార్థ సంఘటనలతో ఉదహరిస్తూ, గ్రంథకర్త, అవిశ్రాంత శ్రమతో యీ గ్రంథాన్ని రూపుదిద్దారు.

క్రమశిక్షణ కేవలం శారీరక నియమ నిబద్ధలకే పరిమితం కాకుండా, పరిపూర్ణ వ్యక్తి వికాసానికి దోహదపడే ఆలోచన సరళి, కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ, ఆచరణ యోగ్యమైన ఆదర్శ వ్యవహార శైలి, పెద్దల యందు వినయం, సమయపాలన, ఆధ్యాత్మికత, మొదలయిన విషయాల ప్రాధాన్యతను సమాజంలో మన నడివడిక ఎలా వుండాలి అనే ప్రశ్నకు వివిధ కోణాలలో సమగ్రమైన సమాధానాలను యీ గ్రంథంలో సులభశైలిలో వివరించిన గ్రంథకర్త శ్రీ కేకలతూరి క్రిష్ణయ్య గారు ఎంతో అభినందనీయులు.

సందేశాత్మకమైన యీ గ్రంథాన్ని అందరూ ప్రత్యేకంగా యువత చదివి ఆ స్ఫూర్తితో తన జీవనశైలిలో తగు మార్పులు అమలు చేసి, ఎనలేని మేలు పొందుతారని ఆశిస్తున్నాను.

డా॥ మన్నవ భాస్కరనాయుడు,
ఎం.ఏ., పి.హెచ్.డి. - తిరుపతి.

## మానవతా రక్షణ కోసమే క్రమశిక్షణ

ఇంత పరిమిత పరిధిలో ఇమిడిపోయే క్రమశిక్షణ గురించి గ్రంథం ఎలా వ్రాయగలమన్న అనుమానంలో నుండి ఆలోచన మొగ్గదొడిగింది. ఆ మొగ్గ "సృష్టి సమన్వయం - క్రమశిక్షణ " అనే మొగలిపూవుగా వికసించింది.

కుటుంబ జీవనంలో, సామాజిక సాంస్కృతిక జీవనంలో, విశ్వమానవ జీవనంలో ప్రశాంతికి, ప్రగతికి ప్రాణదాత అయిన క్రమశిక్షణకు మూలం విశ్వ కుటుంబ జీవన గమనంలో, అసంఖ్యాక గ్రహ సముదాయంతో సౌరకుటుంబం పాటిస్తున్న అవిచ్ఛిన్న సమన్వయ గమనంలోని క్రమశిక్షణ మాత్రమే అని సోదాహరణంగా ఉదాత్తరీతిలో నిరూపించటం కూడా అపూర్వమే!

న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతం, ఇన్‌స్టీన్ సాపేక్షక సిద్ధాంతం వంటివి పౌరాణిక విశ్వాసాలు కావు. అవి ఆధునిక భౌతికశాస్త్రం ఋజువు చేసిన వాస్తవాలు. నిరూపణకు నిలువ లేనిది విజ్ఞానశాస్త్రం కాజాలదు. న్యూటన్, ఐన్‌స్టీన్‌ల కంటే వేయి సంవత్సరాల పూర్వమే మన భారతీయులు ఆర్యభట్టు, వరాహమిహిరుడు, లీలావతి వంటి మేధావులు తమ తమ రచనలలో ఈ సత్యాలు నిరూపించారనీ, భారతీయుల విశ్వగోళ విజ్ఞానం ప్రపంచ మానవులకు అందనంత ప్రాచీనమైనదనీ, ఈ శక్తి భారతీయు క్రమశిక్షణ ఫలితంగానే సాధింప బడిందనీ నిరూపించే ప్రయత్నం చేశారు.

ఆధునిక యుగ మానవ జీవనంలోని మార్పులను, ఆ మార్పుల కారణా లను సహేతుకంగా వివరించటం, త్రేతాయుగంలోని విమానాశ్రయాలను, ద్వాపరయుగంలోని అణ్వా యుధాన్ని మించిన ఆయుధాలను ప్రస్తావించి, ఆధునిక జీవితంలో జీవితావసర వస్తువులను 'వృథా చేయకుండా' జీవించటం కూడా క్రమశిక్షణలో భాగమేననీ చెప్తూ, ఈనాడు ఆధునిక మానవుడు ప్రకృతి వనరులైన గాలి, నీరు, నేల వంటి వానిపట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎత్తిచూపటం బాగుంది.

పునర్జన్మ విశ్వాసాన్ని పౌరాణిక దృష్టితో కాకుండా, శాస్త్రీయ దృష్టితో, రేడియో, పత్రికల వార్తల ఆధారంగా సమర్థించి, క్రమశిక్షణతో మంచి జన్మలు పొందవచ్చునని నిరూపించే ప్రయత్నం వినూత్నంగా ఉంది. చారిత్రక వ్యక్తులైన గౌతమబుద్ధుడు, సోక్రటీసు, ఏసుక్రీస్తు, అమెరికా పారిశ్రామికవేత్తలను  ఉదహరించి, పునర్జన్మ వుందని నిరూపించే ప్రయత్నం శాస్త్రీయ ప్రమాణా లకు అందుతుందో లేదో భవిష్యత్ విజ్ఞానశాస్త్రమే నిర్ణయించాలి. అలాగే నాగుల చవితి విషయం కూడా జాతి సాంస్కృతిక విశ్వాసంలో ఒక భాగంగా కాక, భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్తలు మాత్రమే సమాధానం చెప్పగలరు. అంతవరకు పురాణాన్ని నమ్మినట్లే ఈ భావాన్ని కూడా నమ్మక తప్పదు కదా!

ఆద్యంతాలులేని కాలగమనం గురించి చర్చించి, అలాంటి కాలాన్ని ఎలా సద్వినియోగ పరచుకోవాలో విశదీకరించి, కాల స్పృహతో వ్యవహరించటమే క్రమశిక్షణ అని సూచించటం బాగుంది. అత్యాధునిక రంగాల న్నిటిలోనూ టైమ్ మేనేజ్‌మెంట్‌ను గురించి ఆలోచించి, ఆలోచిం చటం అనివార్యమవుతున్న వర్తమానయుగ జీవితానికి ఈ కాలగమన విధానం తెలియజేయబడింది. వేద పురాణాల నుండి ఆధునిక భౌతిక విజ్ఞాన శాస్త్రాల వరకు కేకలతూరి క్రిష్ణయ్య గారికి ఉన్న పాండిత్యాన్ని ఈ గ్రంథం సాక్షీభూతమవుతున్నది.

మొత్తానికి క్రమశిక్షణ పేరుతో విస్తృత పాండిత్య సంబంధమైన అనేక విషయాలు ఒక్కచోట సంపుటీ కరించటం అనే కృషి చిన్నది కాదు, బృహత్తర మైనదే. ఆధునిక మానవునికి అవసరమైన అనేక అంశాలు ఒకచోట రాశిపోసి అందించిన కృతికర్త కృష్ణయ్య గారు అభినందనీయుడు.

## అభినుతి - విద్వాన్ చలంకోట బురుజు మునస్వామి - చిత్తూరు

'విశ్వశ్రేయ: కావ్యమ్" - విశ్వహితమును కోరి రచించిన రచనయే కావ్యమగుచున్నది. పఠనానంతరము గతములో లేని భావోద్రేకముతో పఠితునికి జాగృతిని కల్గించునది రసము, రసభూషితము కావ్యము. పై నిర్వచనముల నన్నిటిని పరిశీలించిన శ్రీ కేకలతూరి క్రిష్ణయ్య రచించిన "సృష్టి సమ న్వయం-క్రమశిక్షణ" అను గ్రంథము సత్కావ్యమై తత్ప్రయోజనము నెరవేర్చు చున్నదని నుడువ నొప్పును. రచయిత చిన్నతనము నుండి సమాజ మును నిశితముగా పరిశీలించుచు, విదేశములలో విహరించి నానావిధములైన మానవోన్నతిని, భౌతిక, ఆర్థిక, సాంకేతిక, విజ్ఞానశాస్త్ర అభ్యున్నతిని, గాడి తప్పుతున్న మానవ వర్తనను గాంచి, అబ్బురపడి, ఆనందించి, ఆవేదనతో కలతజెంది మానవనైతిక విలువలను కాపాడు మార్గమునకై అన్వేషించుచు విశ్వ ప్రయోజనమును కోరి యీ కృతిని రచించినట్లు వారి రచనలలో ద్యోతకమగుచున్నది.

రచయిత వేదార్థములు విడమరచి చెప్పచు, పంచమ వేదమగు మహాభారత కాల నిర్ణయము చేయుచు అమర భారతి ప్రతిభ చాటుచు, మంత్రాల మహిమలు దెల్పుచు, ఆచారము, అంతరార్థములు, చతర్యుగములు, మహాయుగము, కల్పము, బ్రహ్మ ఆయుష్షు, క్షణము, నిముషము, గంట, దినము, వారము, పక్షము, మాసము, ఋతువు, సంవత్సరము, పౌర్ణమి, అమావస్య, భూగోళము, అక్షాంశ రేఖాంశములు, 360డిగ్రీల భూగోళ విభజన, కాల నిర్ణయములో 360 ప్రశస్త్యము, జ్యోతిశ్శాస్త్ర ప్రభావ ఫలితములు, నక్షత్రమండలము, పాలపుంత, కాంతి గమనములను సుస్పష్టపరచి సర్వజన వశము చేసినారు.

ప్రాచీన హైందవ ప్రతిష్ఠ విశిష్ఠతలను కొనియాడి హైందవుల సంస్కృతికి బలము చేకూర్చిరి. ఆర్యభట్ట, వరాహమిహిర, లల్లా, బ్రహ్మగుప్త, శ్రీపతి, భాస్కర, పరమేశ్వర మున్నగు మేధావి పండితోత్తములు విదేశీయులకంటే వెయ్యేండ్లకు పూర్వమే అద్భుతాలు కనుగొన్నారని నిరూపించిరి.

ఆంగ్ల కేలండరు కంటే మన పంచాంగమే ప్రామాణికమని సశాస్త్రీయముగా చాటిరి. మానవ మనుగడ ప్రశాంతంగా కొనసాగుటకు ఆర్యోక్తులతో బాటు స్వయముగా సమాజ ప్రయోజనకరమగు ఉన్నత, ఉత్తమ,ఉదాత్త సూక్తులను తేటతెల్లము చేయుచు హితము గరపిరి.

భారతదేశములోని స్త్రీలను గూర్చి వారు చెప్పచు - 'సృష్టిలో స్త్రీలకు దేవుడిచ్చిన వరము వారి శరీర బాహ్య అంగాలలో ప్రతియొక్క అంగము అందమైనది, ఆకర్షణీయమైనది. అందుకే ప్రతి అంగము దాచే విధంగా మన సాంప్రదాయ దుస్తులను ఏర్పాటు చేశారని', మరోక సందర్భమున ఈ రోజులలో యువత ధరించుచున్న దుస్తులను గురించి చెప్పచు, "పొందికైన శరీరం, అవయవాలు, శరీరం, ముఖం శుభ్రంగా ఉండటం, ధరించే నగలు, ఇతరములు సింపుల్‌గా ఉండటం, అందాన్ని స్తాయి" అని వాక్రుచ్చిరి.

వీరికున్న పట్టుదల, విషయ పరిగ్రహణమందు దీక్ష, సమాజమునకు ఏదైనా మేలు చేయవలెనన్న తపన, నిరంతర కృషి, వీరి సృష్టి సమన్వయం - క్రమశిక్షణ గ్రంథములో తేటతెల్లమగుచున్నది. ఇటువంటి మహత్తర రచనలు వీరి కలం నుండి జాలువారవలెనని ఆకాంక్షించుచు. . .

## ఆంధ్రభూమి - విశ్వశాంతికి మూలం నియమనిబద్ధ జీవితం

'సృష్టి సమన్వయం - క్రమశిక్షణ ' అనే ఈ గ్రంథంలో ఈ రచయిత చెప్పదలచుకున్న మూడు విషయాలు, విశ్వశాంతికి మూలం నియమబద్ధ జీవితం అని.

విశ్వంలోని నక్షత్రమండలం, సౌర కుటుంబం, సృష్టి లయలు, సృష్టిలోని జీవరాసులు, దృశ్య అదృశ్య శక్తులన్న క్రమశిక్షణ సమన్వయం పొందుతున్నట్లుగానే మానవ జీవితం కూడా నియమబద్ధంగా కొనసాగిస్తున్నప్పడే వ్యక్తిగత శాంతి, విశ్వశాంతి లభ్యమవుతాయని రచయిత ఈ గ్రంథం ద్వారా అందరికీ గుర్తు చేస్తున్నారు.

## కె. వినయకుమార్ ,ఎమ్. ప్రభాకర్‌రావు, సమీక్ష

హైకోర్టు న్యాయవాదులు, హైదరాబాద్

శ్రీ క్రిష్ణయ్య గారిచే విరచితమైన ఈ **"జీవన కెరటాలు "** పుస్తకాన్ని సమీక్షించటం సామాన్య మైన విషయం కాదు. ఒక చాలెంజ్ వంటిది. తనయొక్క జీవన పరిణామక్రమంలోని వివిధ ఘట్టాలను, విశేషాలను విశదీకరించటం తద్వారా నిజమైన జీవన సాఫల్యాన్ని పొందటం అసమాన్యమైన విశేషం. ఇది వారి జీవిత చరిత్రగా కనిపించినప్పటికిని ఒక నియమ నిబద్ధతతో జీవించే వ్యక్తులకు ముఖ్యంగా 21వ శతాబ్ధంలో జీవిస్తున్న వ్యక్తుల విలువలతో కూడినట్టి 'మచ్చుతునక'.

వీరి రచనాశైలి, నిర్మలమైన వారి వ్యక్తి త్వం, వీరి ఫోటో ద్వారా కనిపించిన చిరు నవ్వు అనన్య సామాన్యం. తన జీవిత క్రమంలో జరిగిన వివిధ అనుభవాల సారాంశాన్ని మరియు వివిధ ప్రముఖ వ్యక్తుల సూక్తులను ఎంతో కష్టపడి సేకరించి ఈ పుస్తకం నిండా అందిం చటం ముదావహం.

చివరిగా ఈ 'జీవన కెరటాలు' ఒక పుస్తకంగా కాక, ఒక "కర్మయోగి" యొక్క జీవన అనుభవాలుగా అందరూ చదివి తరించాలని ఆశిస్తున్నాము. ఈ పుస్తకాన్ని అన్ని, గ్రంథాలయాల లోను అందుబాటులో ఉండేలా చేయాలని సిఫార్సు చేస్తున్నాం. (ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువాదము చేయబడినది)